అకాల వర్షం

దళిత ఉప్పు రైతుల ఆందోళన

విశాలాంధ్ర - అచ్యుతాపురం: అకాల వర్షంతో చేతికొచ్చిన ఉప్పు పంట నీటిపాలైందని దళిత ఉప్పు రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో బుధవారం కురిసిన వర్షానికి ఉప్పు పంట నీటిపాలయ్యింది. ఉప్పు పండిస్తున్న దళిత ఉప్పు రైతులు మాట్లాడుతూ ఉప్పు పంట చేతుకొచ్చే సమయంలో కురుస్తున్న వర్షాలతో పెట్టుబడితోపాటు తమ కష్టమంతా నేల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పు పంట తప్ప తమకు వేరే జీవనాధారం లేదని ప్రభుత్వ ఆదుకోవాలని దళిత ఉప్పు రైతులు కోరుతున్నారు.

మేడే స్ఫూర్తితో పోరాట వారసత్వం కొనసాగించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ వాడవాడలా మే డే వేడుకలు

విశాలాంధ్ర - అనకాపల్లి: మేడే స్ఫూర్తితో పోరాట వారసత్వం కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించారు. పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడీ చేసే పరిస్థితి మారాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికుడికి అయినా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ యూనియన్ నాయకులు విత్తనాల పోతురాజు, డి.లక్ష్మణరావు, అల్యూమినియం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వీరాచారి, సీపీఐ జిల్లా నాయకులు శంకర్రావు, రాజు, విద్యార్థి నాయకులు బాబ్జి, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయుసి ఆధ్వర్యంలో:

ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా కొత్తూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఏఐటియుసి అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు వై.ఎన్.భద్రం జెండా ఎగరవేశారు. పోరాడి ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న కార్మిక హక్కులను నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నయన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు చెవ్వేటి నేస్తాలు, కలిగొట్ల నాయుడు, ఆర్.సత్తిబాబు, గణేష్, కళ్యాణ్, శ్రీకాంత్, నాగేషు, సంపంగిమంగ, జయలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో:

గూడ్స్ రోడ్‌లో శ్రీ విజయ దుర్గ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. సిపిఐ మాజీ కౌన్సిలర్ తాకాసి వెంకటేశ్వరరావు ఎగరవేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన వాహన మిత్రపథకాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రైతులు శ్రీరామదాసు అబ్బులు, రైతు నాయకులు కొరివబిల్లి శంకర్రావు, యూనియన్ నాయకులు ఓమ్మి సైదులు, శ్రీను, కొలుసు రాంబాబు, సంతోష్, రాజు, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ పీటీడి అనకాపల్లి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో:

మేడే వేడుకలు ఘనంగా జరిగాయి డిపో కార్యదర్శి జివి రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సిపిఐ టౌన్ కార్యదర్శి వైఎన్ భద్రం హాజరై సీనియర్ సభ్యుడు కృష్ణతో కలిసి జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాకాసి వెంకటేశ్వరరావు, అబ్బులు సత్యనారాయణ సిఐటీయు నాయకులు పరమేశ్వర రావు, ఎంప్లాయిస్ యూనియన్ మాజీ కార్యదర్శి కె.బిక్కు బాబు, డిపో నాయకులు ప్రసాద్, సతీష్, ఎన్ఈఎన్ఏ రావు, పార్వతి, ఓఆర్ కళ, గ్యారేజ్ నాయకులు పరదేశి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో

అనకాపల్లి గాంధీనగరంలో అల్యూమినియం సంఘం తలుపులమ్మ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ సంఘం ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ గత 11 ఏళ్లగా దేశాన్ని పాలిస్తున్న మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలుపరుస్తోందన్నారు. దశాబ్దాలపాటు భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో వియ్యపు రాజు, వియ్యపు హరీష్, వప్పుల ఈశ్వరరావు, పెంటకోట సంతోష్, రాజు, సురేష్, నాయుడు, శంకర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: ఎందరో కార్మికుల త్యాగాలతో కార్మికుల దినోత్సవం సాధించడం జరిగిందని సీపీఐ సీనియర్ నాయకులు మేక సత్యనారాయణ అన్నారు. గురువారం గొలుగొండ మండలం ఏఎల్ పురం జీసిసి కార్యాలయం ఆవరణలో ఏఐటీయూసీ అల్లూరి జిల్లా జీసీసీ కళాసిల జిల్లా అధ్యక్షుడు లగుడు సీతయ్య నాయుడు జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఎనిమిది గంటల పని దినాలు చేయాల్సి ఉన్నప్పటికీ అనేక చోట్ల కార్మికులతో ఎనిమిది గంటలకు మించి నిబంధనలు విరుద్ధంగా పనిచేయిస్తున్నారని దీనిపై కార్మికులంతా సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అల్లూరి జిల్లా కళాశాల సంఘం అధ్యక్షుడు, తాపీ మేస్త్రి సంఘం ప్రతినిధులు చింతల అప్పలనాయుడు, లగుడు రమణ, తానారి రాజు, పైల నారాయణమూర్తి, సింగంపల్లి సత్యబాబు, కాపురి రమణ బాబు, మొయ్య నాగేశ్వరరావు, సీపీఐ గ్రామ కార్యదర్శి సాపిరెడ్డి బాబ్జి, అనకాపల్లి జిల్లా సిపిఐ సమితి సభ్యులు మేక భాస్కరరావు, గళ్ళ సన్యాసిరావు, మేక సుబ్బారావు, దాసరి రాము, ఏ.శ్రీను, చిన్నబ్బాయి, రాజు, ప్రకాష్, నలిని, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో

గొలుగొండ మండలంలో చోద్యం, కృష్ణదేవిపేట గ్రామాలలో ఏఐటీయూసీ, సీపీఐ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్మికులు ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా కార్యవర్గం సభ్యులు జి. గురుబాబు, జి.సత్యనారాయణ, ఎల్.సత్యనారాయణ, ఏం.సత్యనారాయణ పాల్గొన్నారు.

కె.కోటపాడు: కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాలని చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు అన్నారు. గురువారం మే డే సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడి బాబు ఆధ్వర్యంలో మత్రివలస, పాతవలస, దాలివలస, రామచంద్రపురం గ్రామాల్లో సీపీఐ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాసుబాబు మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. దశాబ్దాలపాటు భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి గొర్లె దేవుడు బాబు, రెడ్డి అప్పలనాయుడు, పొంతపల్లి రామారావు, సీముసిరి సూర్య నారాయణ, వగ్రి అప్పారావు, దమ్ము ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

మునగపాక: మండలంలో ఉమ్మలాడ గ్రామంలో దుర్గాదేవి తాపీ పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు వై.ఎన్.భద్రం అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. భద్రం మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తామని ఎన్నికలలో వాగ్దానం చేసి ఎన్నికల అనంతరం మర్చిపోవడం తగదని విమర్శించారు. ఏఐటియుసి అనకాపల్లి అధ్యక్షులు శ్రీరామదాసు అబ్బులు మాట్లాడుతూ ఐక్యంగా పోరాడితే ఏదైనా సాధించవచ్చునని కార్మికులు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోరిబిల్లి శంకర్రావు, శరగడం సుబ్రహ్మణ్యం, మద్దాల రాము, మొల్లేటి వాసు, మొల్లేటి ఈశ్వరరావు, సత్యనారాయణ, పంపన రుద్ర తదితరులు పాల్గొన్నారు. నాగులపల్లి గ్రామంలో పంచాయతీ కార్మికులు మేడే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఏఐటీయూసీ నాయకులు నాయుడు మల్లికార్జునరావు ఎర్రజెండా ఎగరవేశారు. పంచాయతీ వర్కర్లు పరదేశి, గాంధీ, సుర అప్పారావు, కామరాజు, గోవిందరావు పాల్గొన్నారు.

రాంబిల్లి: మండలంలో మే డే కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపట్నం, నేవిగేట్, రాంబిల్లి, గజ రెడ్డిపాలెం, లోవపాలెం, మామిడి వాడ, భోగాపురం, వెంకటాపురం, వై.లోవ, పెద్ద కలవలపల్లి, వెల్చూరు కేంద్రాలలో మేడే జెండా ఆవిష్కరణలు జరిగాయి. నేవీ మెయిన్ గేట్ నుండి, రాంబిల్లి ఎంపీడీవో ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవుడు నాయుడు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానంకై, కార్మికులు రక్తతర్పణంతో పోరాడి సాధించిన రోజే మేడే అన్నారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి ఎంపీడీవో జయ మాధురి, సిఐటీయు నాయకులు రామకృష్ణ, నారాయణరావు, కాశయ్య, గంగరాజు, నూకన్నా, రాము, భాస్కర్‌రావు, రమణ, శ్రీను, గోవింద్, కృష్ణ, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



పాయకరావుపేట: శ్రీసాయి శ్యామల తాపీ పనివారుల సంఘం కార్యాలయంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం తుని, పాయకరావుపేట అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో జెండా ఎగుర వేశారు. భవన నిర్మాణ కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. అలాగే సంఘంలో సీనియర్ మేస్త్రిలుగా ఉన్న కూండ్రపు చిన్నారావు, చిదం రాములబ్బాయి, బీరా ధర్మరాజు, గంపల త్రిమూర్తులు, గోసి నాగరాజులను శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. భవన నిర్మాణ కార్మికులకు ఏ కష్టం వచ్చినా సంఘం తరుపున తాను ఆదుకుంటానని మజ్జూరి నారాయణరావు తెలిపారు. ఈకార్యక్రమంలో చందా శ్రీనివాసరావు, పంపరబోయిన చంటి, మేకల సత్తిబాబు, ఎర్ల బాబూరావు, మేడిశెట్టి కృష్ణ, కొల్లేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలను మండలంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఫార్మాసిటీలో విజయశ్రీ వద్ద సీనియర్ నాయకులు కృష్ణ సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఐవోసీ వద్ద ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కర్రి పోతునాయుడు, రాంకీ ఎస్.ఈ.జెడ్ వద్ద యూనియన్ నాయకుడు ఎస్.శ్రీను, సింహాద్రి కూడలిలో నాగప్పారావు తదితరులు జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఎన్టీపీసీ, వాడచీపురుపల్లి, దీపాంజలినగర్, పరవాడ సినిమాహాల్, సబ్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం కూడలి తదితర ప్రాంతాల్లో యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ కార్మికులందరూ రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నారన్నారు.

చోడవరం రూరల్: ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చోడవరం కళాసి కమ్యూనిటీ హాల్ దగ్గర నుంచి ర్యాలీగా వచ్చి పాతబస్టాండ్ వద్ద సీనియర్ కామ్రేడ్ కామిరెడ్డి సత్యనారాయణ చేత జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న తోపుడుబండ్ల సంఘం వద్ద కామ్రేడ్ కిల్లి లక్ష్మయ్య చేత జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ర్యాలీ నిర్వహించి కొత్తూరు జంక్షను వద్ద మానవహారం చేపట్టి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటత కార్మికుల హక్కులని కాలరాస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఈర్లి శీను, శంకర్రావు, కోన నూకరాజు, బండార అర్జున్, నేమాల నర్సింగరావు, నాగిరెడ్డి ఈశ్వరరావు, జి.కనకా రావు, మధు ప్రసాద్, ఆబోతు శ్రీనివాసరావు, నాగరాజు, అప్పారావు, జి.నాగేశ్వరరావు, దూళి వీర రాజు, రమణ, సాయి, గూనురులక్ష్మి, సోమాదులదేవి పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండలంలోని కార్మిక దినోత్సవ వేడుకలు మే డే ఘనంగా నిర్వహించారు. గురువారం ఎస్.రాయవరం తిమ్మాపురం గ్రామాల్లో ఆటో స్టాండ్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

వి.మాడుగుల: మాడుగుల బస్ కాంప్లెక్స్ వద్ద మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడే స్ఫూర్తితో పెట్టుబడిదారి విధానాలను అడ్డుకుందాం, ఎనిమిది చట్టాలను కాపాడుకుందామంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎంపీడీవో కోంకి అప్పారావు కూడా హాజరయ్యారు. అనంతరం సిఐటియు మండల నాయకుడు ఇరట నరసింహామూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కే.భవాని మాట్లాడుతూ మరోవైపు బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న చట్టాలు హక్కులను పూర్తిగా తీసివేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, దీని తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ గ్రీన్ అంబాసిడర్ క్లాత్ మిత్ర ఏలుచూరి ఈశ్వరరావు, ఆశ యూనియన్ జీ.శ్యామల, ఎ.లక్ష్మీ, ఎ.రాము, టి.వెంకటలక్ష్మీ, రిక్షా యూనియన్ రాజు. బాలరాజు, కొండలరావు, కొండబాబు, ప్రజా సంఘాల కార్మికులు కార్మికులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

విశాలాంధ్ర - సబ్బవరం: పుస్తక పఠనంతో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయం అధికారి వి.శిరీష అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులకు న్యూస్ పేపర్ చదవడం, కోకో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ఆడడం వల్ల శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్ అధికారి రత్నకుమార్, 30 మంది విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

5న వడ్డాది వెంకన్న భూముల వేలం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వడ్డాది వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను వ్యవసాయ కౌలు కొరకు ఈనెల 5వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో టిఎల్ఎన్ శర్మ తెలిపారు. ఐదవ తేదీన ఉదయం 10 గంటల నుండి ఆలయ ప్రాంగణంలోని ఆలయ ధర్మకర్త, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలంపాట నిర్వహిస్తామని పాటలో పాల్గొనే వారు ఒక్కో బిట్టుకు 5000 రూపాయల ధరావత్తు చెల్లించాలన్నారు. వేలం పూర్తయిన తర్వాత వేలంపాట దక్కించుకున్న వారికి మూడేళ్ల కాలపరిమితితో భూములు అప్పగించడం జరుగుతుందన్నారు.

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సబ్ రిజిస్ట్రార్‌గా కిషోర్

విశాలాంధ్ర - కే.కోటపాడు: నూతన సబ్ రిజిస్ట్రార్‌గా ఎం.కిషోర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న ఆర్.శకుంతల పదవీ విరమణ చేయడంతో ఆమె స్థానంలో కిషోర్ బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం డిఐజి ఆఫీస్ నుండి క్కడికి బదిలీపై వచ్చినట్లు కిషోర్ తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి రైతులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి క్రయవిక్రయాలు జరుపుకోవాలని ఈ సందర్భంగా కిషోర్ సూచించారు.

పెద్దిరాజుపాలెంలో జనసేన జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని గోపాలపట్నం శివారు పెద్దిరాజుపాలెంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గెడ్డం బుజ్జి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎపుడూ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎగరాజు నానాజి, ఆచంట దొర, వెలగా సుధాకర్, జగ్గన్నదొర, సురేష్, నక్కా సాంబయ్య, గణపర్తి దొరబాబు, నారపురెడ్డి జోగిరాజు, గోళ్ల సన్యాసిరావు, తుమ్మల గణేష్, వెలుగుల స్వామి, గరికిన కొండబాబు, గరికిన శ్రీను, కొంద్ర శివ, మామిడి లోవరాజు, చొక్కా రాజేష్, ముత్తి కిరణ్‌కుమార్, ముత్తి ప్రసాద్, చొక్కా జాను, కోడా జ్యోతికుమార్, ఓసిపిల్లి సిద్దు, సూరాడ చంద్రశేఖర్, చొక్కా కాశిబాబు, కిల్లాడ ఏసు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర - పాయకరావుపేట: వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా గురువారం స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అలాగే గణితం, ఇంగ్లీష్ గ్లామర్ లలో నైపుణ్యం, పుస్తకపఠనం, రామాయణం, యోగా గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఎన్‌టి సీతారామమూర్తి, ఎస్.సీతారామయ్య, అచ్యుతరావు, గ్రంథాయలయాధికారి వామాల లక్ష్మణరావు తదితరలు పాల్గొన్నారు.

వాడ్రాపల్లి టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆడారి

విశాలాంధ్ర- మునగపాక: మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో టీడీపీ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు టీడీపీ జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మళ్ల వరహా నర్సింగరావు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మళ్ల శేషు తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎలమంచిలి నియోజకవర్గం ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నూతన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా ఆడారి బాలాజీ, సెక్రటరీగా విల్లూరి సూరిబాబు, ఉపాధ్యక్షుడుగా దుంగ గణేష్, జాయింట్ సెక్రటరీగా ఒంపోలు సీతప్పారావు, కోశాధికారిగా మళ్ల అప్పలనాయుడు, చిన్నబుజ్జిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఛైర్మన్ విల్లూరి ఆదిబాబు, మళ్ల శంకర, కొయిలాడ రమణబాబు, బత్తిన తలుపుల రావు, సూరిశెట్టి నరసింహామూర్తి, కొయిలాడ తేజ, వెంకటరెడ్డి నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ యూత్ అధ్యక్షులుగా సియాద్రి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: యలమంచిలి నియోజకవర్గ వైసిపి యూత్ అధ్యక్షులుగా చీమలాపల్లి గ్రామ సర్పంచ్ సియాద్రి బుజ్జిని అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా సియాద్రి బుజ్జి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ యూత్ అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులంతా ఒకచోట కలుసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసి 25 సంవత్సరాలు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమం చేశారు. చదువుకున్న సమయంలో జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అందరూ కలిసి భోజనాలు చేయడం ఉల్లాసంగా గడపడంతో ఆనందం వ్యక్తం చేశారు.

జనసేన క్రియాశీలక కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో గురువారం స్థానిక సుబ్బరామరెడ్డి కల్యాణ మండపంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజక వర్గంలో క్రియాశీలక కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం లో నాలుగు మండలాల్లో 108 మంది క్రియా వాలంటీర్స్‌తో 14,354 పార్టీ సభ్యతాలు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సభ్యత్వంలో భాగంగా మూడు స్థానాల్లో గెడ్డం చలపతి, నల్లల రత్నాజీ, పిక్కి స్వామి నిలిచారన్నారు. వారిని నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ గేడ్డం బుజ్జి పార్టీ ముఖ్య నాయకులు తోట నగేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీటీసీలు ఆకేటి గోవిందరావు, పేర్ల మాధవ, మాకినీడు చిట్టిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవవరపు రఘు, ఆకేటి గోవిందరావు, ఉపమాక జనసేన పార్టీ ప్రెసిడెంట్ పాము గణేష్, పల్లి దుర్గారావు, వక్కుర్తి కృష్ణ, పార్టీ సర్పంచ్ వులగపురి అప్పలనర్స, మండల పార్టీ అధ్యక్షులు వెలగ సుధాకర్, వై నానాజి, పప్పుల శివ, మత్స్యకార విభాగ సభ్యుడు సంజీవరావు, పార్టీ ముఖ్య నాయకులు జగ్గన్నదొర, పాము గణేష్, ఆచంట దొర, యలమంచిలి చంద్రరావు, లింగంపల్లి జ్యోతికుమార్, పిక్కి గోవిందు, మేరుగు మహేష్, బత్తిన గోవిందరావు, రాజు బంగారి, కోసూరు నాని, సుంకర సాయి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని మంచాల ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతిలో ప్రవేశానికి గత ఏప్రిల్ 21న జరిగిన ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఫలితాలు విడుదల య్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చరకాపు వెంకటలక్ష్మి అన్నారు. అభ్యర్థులు తమ పరీక్షా ఫలితాలను పాఠశాలలో చూసుకోవచ్చని తెలిపారు. మెరిట్ కం రోస్టర్ ఆధారంగా త్వరలో సెలెక్షన్ జరుగుతుందని సెలెక్ట్ అయిన అభ్యర్థులకు సమాచారం అందిస్తామని తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - అనకాపల్లి: మూలపేట గ్రామంలో మే డే సందర్భంగా తాపీ మేస్త్రి సంఘం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం జరిగిన వైద్య శిబిరం కార్యక్రమాన్ని జిల్లా కమిషనర్ ఆఫ్ లేబర్ వసంతరావు ప్రారంభించారు. సుమారు 80 మంది కార్మిక కుటుంబాలు డాక్టర్ అరుణ పరీక్షలు చేశారు. కార్యక్రమం లో శంకర్ ఫౌండేషన్ సభ్యులు పూసర్ల రాజా, కార్మిక సంఘం అధ్యక్షులు చీర అప్పలరాజు, కార్యదర్శి మారేడి పూడి సత్య నారాయణ, నాయకులు గుమ్మాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - చోడవరం: ఏపీ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆరు నెలల బాబు గుండె శాస్త్ర చికిత్సకు గురువారం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. వివరాల్లోకి వెళితే జిల్లాలోని గొలుగొండ మండలం ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా వర్కు చేస్తున్న ఎస్.నవీన్ కుమారు 6 నెలల బాబుకు గుండెలో 2 రంధ్రాలు ఉన్నాయని వున్నాయిని, వాటి ఆపరేషన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.1,00,000/-లు విరాళం అందించారు. రాష్ట్ర అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ తిరుపతి బాబు, రాష్ట్ర అసోసియేషన్ ట్రెజరీ ఎం. డి.దూరని చేతుల మీదుగా అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.గీతా రాణి, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మీసాల సూర్య శంకరరావు, జిల్లా అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసులు, జిల్లా ట్రెజర్ వి.చంద్ర శేఖర్, జిల్లా ప్రెసిడెంట్ టి.హిమా బిందు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.అప్పల రాజు, సహాయ కార్యదర్శి ఎఫ్.వెంకట సుధీర్ కుమార్, ఈ.సి. మెంబర్ కె.మహా విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు...

విశాలాంధ్ర - కోటవురట్ల: చిన్నతనం నుండి క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా చదివినట్లయితే ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని గొలుగొండ రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రకాష్ అన్నారు. గురువారం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని పుస్తక పఠనం గావించారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించినట్లయితే వారు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరన్నారు. విద్యా బోధనలలో ఉపాధ్యాయులు అనుసరించే నూతన పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుగు తీసి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో సహాయ పడగలరన్నారు.

యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులకి ఘన సన్మానం

విశాలాంధ్ర - యలమంచిలి: పట్నంలోని కొత్తపేటలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులకి యలమంచిలి యాదవ్ సంఘం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ధూళి రంగనాయకులు మాట్లాడుతూ యాదవ్ సోదరులకు ఏ ఇబ్బంది వచ్చినా ఇప్పుడు మీకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధూళి దేవుళ్ళు, కోన శంకర్ రావు, చీర అచ్చిబాబు, వియ్యపు సత్తిబాబు, గొలగాని సన్నీ బాబు, నంబరు నీలాద్రి వై సత్యరావు, సారి పెల్లి కృష్ణ, కక్కుర్తి శంకర్రావు, దాసరి నాని, పల్లా కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా మేడే వేడుకలు

విశాలాంధ్ర - గొలుగొండ: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గొలుగొండ మండలం జోగంపేట సెంటర్లో సి.ఐ.టి.యు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం. రామకృష్ణ సి.ఐ.టి.యు పతాకాన్ని ఆవిష్కరించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుం దామని, కార్మికులంతా ఐక్యంగా పోరాడదామని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె.త్రిమూర్తులురెడ్డి, సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం: మండలంలోని వాడవాడలా అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సిఐటియు జిల్లా నాయకులు సుజాత ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయం ఆవరణ లో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మిక పతాకాన్ని ఎగరవేశారు. అలాగే సినిమాహాలు సెంటర్,ఆటో స్టాండ్ ఆవరణలోనూ, శ్రీ దుర్గమాంబ ముఠా కళాసి సంఘం కార్యాలయం ఆవరణలో, శ్రీ దుర్గమాంబ బిల్డింగ్ వర్కర్స్ కార్యాలయం ఆవరణలో కార్మిక దినోత్సవ పతాకాన్ని జిల్లా సిఐటియు నాయకులు సుజాత ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతర పోరాటంతో కార్మికుల హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్యతతో ఉంటేనే అపరిష్కృత సమస్యలను సాధించుకోవచ్చని అన్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు ఉప్పాడ సత్యవతి, దుర్గమాంబ ముఠా కళాసి సంఘం అధ్యక్షుడు బర్ల రమణ, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి.వి రమణమ్మ, సిఐటియూ నాయకులు గొంతిన అప్పారావు(చంటి) కె.కోటేశ్వరావు, పప్పుల కోటి, ఎం. గౌరేశ్వరరావు, పలువురు ప్రజా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: మండలంలో ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్‌లో గల ఎస్బిఐ సెంటర్ వద్ద సిఐటియు నాయకులు ఎస్ బ్రహ్మాజీ, ఆటో స్టాండ్ వద్ద ఆటో యూనియన్ అధ్యక్షులు ఇంటి శ్రీను, చూచుకొండలో సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, తోటాడ సెంటర్ వద్ద సిఐటియు నాయకులు కాండ్రేగుల రాము అరుణ పతాకం ఎగురవేసి రెడ్ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచీకరణ సరళీకృత ఆర్థిక విధానాలతో ప్రైవేటీకరణ పేరుతో సామ్రాజ్యవాద శక్తులు కార్మిక లోకానికి సవాళ్లు విసురుతున్నాయన్నారు. కూర్చుని అజమాయిసి చలాయించే వారికి వేళల్లో, లక్షల్లో వేతనాలు లభిస్తే రక్తాన్ని చమటగా మార్చి సంపాదన సృష్టిస్తున్న వారికి అర్ధాకలి బతుకే గతి అవుతుందని వాపోయారు. ఆయా కార్యక్రమాలలో ఆళ్లమహేశ్వరరావు, పెంటకోట సత్యనారాయణ, కాండ్రేగుల నాయుడు,ఆదారి వినయ్,కాండ్రేగుల సునీల్ కుమార్, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు, పంచాయతీ కార్మికులు,ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, మండల కన్వీనర్ కె.సోమునాయుడు అన్నారు. ఎనిమిది గంటల పని దినం సాధించిన మేడే సందర్భంగా గురువారం పూడిమడక, తిమ్మరాజుపేట, హరిపాలెం, దుప్పుతురు, కుమారపురం, దోసూరు, బార్క్, ఏషియన్ పెయింట్, దొరయ్య పాలెం, నెరోలాక్, రుసూల్, లారస్ అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో జండా ఆవిష్కరణలు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కర్రి నాయుడు, కట్ట రాజు, రెడ్డి సన్నిబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రాజాన అప్పలనాయుడు, నిమ్మడ చిన్నారావు, సెజ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నక్కపల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో, భవన నిర్మాణ కార్మికులు, పెయింటింగ్ కార్మికులు, అంగన్వాడీ వర్కర్స్ పెద్ద ఎత్తున మేడే ఉత్సవాల్లో పాల్గొన్నారు,ఆయా కేంద్రాల్లో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, సిఐటియు మండల కన్వీనర్ ఎం.రాజేష్, సిఐటియు జిల్లా నాయకులు ఎం.దుర్గారాణి మాట్లాడుతూ ఎందరో కార్మిక సంఘాల నాయకులు రక్త తర్పణం, త్యాగాలు ఫలితంగా వచ్చిన ఇరవై తొమ్మిద కార్మిక చట్టాలను రద్దుచేసి పారిశ్రామికవేత్తల లాభాల కోసం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం ఈ దేశ కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుందని దీనిని యావత్ కార్మిక వర్గం వ్యతిరేకిస్తూ పోరాడాలని కోరారు, ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో ఏర్పడిన ఎనిమిది గంటల పని దినాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి పారిశ్రామికవేత్తలు లాభాల కోసం 12 గంటల పని దినంగా మార్పు చేయడం కోసం చర్యలు చేపట్టిందని ఇప్పటికే బీజేపీ పాలిత అనేక రాష్ట్రాల్లో 12 గంటల పనికి దానం అమలు చేస్తున్నారని ఇది అత్యంత దుర్మార్గమైన చర్యని ఇది పాతకాలపు నాటి అనాగరిక, దోపిడీ విధానాలను తీసుకొచ్చి కార్పొరేట్లకు కార్మికుల హక్కులను తాకట్టు పెట్టడమే అవుతుందని దీనికి వ్యతిరేకంగా ఈ నెల 20వ తేదీన భారతదేశ కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమ్మె చేయబోతుందని ఆ సమ్మెలో నక్కపల్లి ప్రాంతంలో ఉన్న కార్మిక వర్గం పాల్గొని మన హక్కులను కాపాడుకోవాలని కోరారు, అనేక విభాగాలలో, రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రవాణా రంగంలో కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలనీఅంగన్వాడీ, ఆశ, మిడ్డే మీలు, ఐకెపి లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు , గిరి, వి .శ్రీను, నాగు, వెంకటేశ్వరరావు, బుజ్జి ,కనకరాజు, లోవరాజు, అప్పారావు ,దేవుళ్ళు, ప్రసాద్ ,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమాంబ పండగ

విశాలాంధ్ర - పరవాడ: పెదముషిడివాడ పంచాయతీ పరిధి గండివానిపాలెంలో శ్రీ దుర్గమాంబ అమ్మవారి పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కానుకలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు తాగునీరు, మజ్జిగ, ప్రసాదం పంపిణీ చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాస్ రావు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, జిల్లా యువజన విభాగం కార్యదర్శి నందవరపు శ్రీనివాసరావు, నాయకులు గండి రవికుమార్, గొర్లి ఎరుకునాయుడు, బొద్ధపు చిన్నారావు, పైల అప్పలనాయుడు, ఎలమర్తి బుజ్జి తదితరులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

ఘనంగా మల్లవరపు వీరభద్రరావు జయంతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఉత్తరాంధ్ర జిల్లాల ఎంఆర్‌పిఎస్ మాజీ కన్వీనర్ స్వర్గీయ మల్లవరపు వీరభద్రరావు జయంతి వేడుకలు కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య స్థానిక చిత్రమందిర్ థియేటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వీరభద్రరావు చిత్రపటానికి సిఐ జి.అప్పన్న చేతుల మీదుగా పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. మజ్జిగ పంపిణీ చేశారు. సివిఆర్ రిపోర్టర్ కుందూరు రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో కుందూరు కుమార్, మల్లవరపు ప్రదీప్ కుమార్, తుమ్మలపల్లి లక్ష్మణరావు, వేమగిరి లక్ష్మణరావు, తుమ్మలపల్లి తాతబ్బాయి, తుమ్మలపల్లి పండు, ఇందుగుపల్లి రమణ, మసురుపా నూకరాజు, జి.కిషోర్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజవరంలో ఘనంగా బోనాల ఊరేగింపు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని రాజవరం గ్రామంలో బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నూకాలమ్మ, కాశీ యమ్మ, వరి చిట్టమ్మ, గొల్ల మారమ్మ, గూనాలమ్మ, భూలోకమ్మ, పరదేశమ్మ, జగన్నాథ స్వామి, పోతురాజు నూతన ఆలయాల నిర్మించి, విగ్రహ ప్రతిష్టలు చేశారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు. అలాగే నూతన ఆలయాల నిర్మాణం, విగ్రహ ప్రతిష్టలు పురస్కరించుకొని రాజవరం, గజపతినగరం గ్రామాలకు చెందిన మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

నేడు 20 గ్రామాలలో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలో సబ్బవరం-01, 02 సెక్షన్ పరిధిలోని 33/11కెవి సబ్బవరం అంతకాపల్లి సబ్ స్టేషన్లలో పిఎంఐ వర్క్ కారణంగా 33కెవి సబ్బవరం ఫీడర్ ఎల్ సి ఇవ్వడం జరగుతుందని ఈనెల 2వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్బవరం మరియు అంతకపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు సబ్బవర%శీ%, తవ్వవనిపాలెం , అమృతాపురం, గొల్లలపాలెం, పైడివాడ, ఆసకపల్లి, ఇరువాడ, గొట్టివాడ, అరిపాక, అంతకపల్లి, గుల్లేపల్లి, మొగలిపురం,మల్లునాయుడుపాలెం, అయ్యన్నపాలెం, బాగారమ్మపాలెం, నాయనమ్మ పాలెం, ఎల్లప్పి, వంగలి, గాలిభీమవరం, అడ్డూరు పంచాయతీ పరిధిలోని 20 గ్రామాలలో వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని బాట జంగాలపాలెం గ్రామానికి చెందిన కోరుకొండ నాయుడు ఇటీవలి హార్ట్ ఎటాక్‌తో మరణించాడు. కోరుకొండ నాయుడు కుటుంబ సభ్యులు బాగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని గ్రామ సర్పంచ్ పడాల వెంకటరమణ, కూటమి నాయకులు ఆధ్వర్యంలో టీడీపీ పెందుర్తి ఇన్చార్జ్ గండి బాబ్జీ, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు భరణికాన బాబురావు, కూటమి నాయకులు సహకారంతో 56,000 రూపాయలు మృతుని బాధితులకు గురువారం భరణికనా బాబురావు, కూటమి నాయకులు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కే.రామకృష్ణ రాజు, వనం సత్యనారాయణ, తమరాన బంగారునాయుడు,అంగటి నానాజీ, పోతల శ్రీనివాసరావు గ్రామపంచాయతీ టిడిపి కమిటీ సభ్యులు మొరకాడ వీర వెంకట అప్పాల రాజు, వనం సన్యాసిరావు, కాపుశెట్టి నరసింహ, గొర్లి నూకరాజు, కాపుశెట్టి వెంకట, పందిరిపల్లి రామ తాడి రమణ, వార్డ్ మెంబర్లు బలిరెడ్డి నూకరాజు నాగులపల్లి కోటిలింగం పడాల అప్పలరాజు గొట్టాపు బలరాం నాయుడు,బలిరెడ్డి నూకరాజు నాగులపల్లి కోటిలింగం, పడాల అప్పలరాజు, గొట్టాపు బలరాం నాయుడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో శ్రమశక్తి భవనం ఏర్పాటుకు కృషి

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం లో రెండున్నర కోట్లు ప్రభుత్వ నిధులతో శ్రమ శక్తి భవనం నిర్మిస్తామని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు హామీ ఇచ్చారు. మే డే సంధర్భంగా గురువారం మొదటి విడతగా ప్రభుత్వం నుండి మంజూరు అయిన 50 లక్షల రూపాయల ఉత్తర్వులను కార్మిక వర్గాలకు అందజేశారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కొసర తాతారావు, నిర్మాణ కార్మిక సంఘం వారు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాకలో పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతపాక గ్రామంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేసే సమయంలో గ్రామ సర్పంచ్ గొలజాన శ్రీను, కూటమి నాయకులు కలిమి శ్రీనులు ఇరువురు చేతుల మీదుగా వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేయడంతో కొంత ఆశ్చర్యానికి గురి చేసింది. రాష్ట్రంలో నువ్వా నేనా అనేటట్లుగా పోటీపడుతున్న వైసిపి కూటమి నాయకులు గ్రామస్థాయిలో గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలనే సంకల్పం చూస్తే గ్రామస్థాయి నాయకులు వీరిని ఆదర్శంగా చేసుకోవాలని గ్రామస్తులు కొనియాడారు.

మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సూర్యనారాయణ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - మునగపాక: మాజీ డీసీఎంఎస్ చైర్మన్ స్వర్గీయ యల్లపు వెంకట సూర్యనారాయణ సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. ఈ మేరకు మండలంలో నాగులాపల్లి గ్రామంలో సూర్య నారాయణ 23వ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా పాల కేంద్రంవద్ద గల సూర్యనారాయణ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాగులాపల్లి పీఏసీఎస్ చైర్మన్ గా,డీసీఎంఎస్ చైర్మన్ గా,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా,పాల సంఘం అధ్యక్షునిగా ఇలా పలు పదవులు చేపట్టిన సూర్యనారాయణ ప్రజలకు ఎన్నో సేవలను అందించారని కొనియాడారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. నాగులాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ మళ్ల ఉమామహేశ్వరరావు,మాజీ సర్పంచ్ యల్లపు భాస్కరరావు,దొడ్డి శివ,యల్లపు వెంకటఅప్పారావు,చదరం శివాజీ,పొలమరశెట్టి నాగు,మళ్ల సూరిఅప్పారావు,బొడ్డేడ గోవింద, తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల మండలం వీరనారాయణం గ్రామ సర్పంచ్ ఎల్లపు కొండ అప్పారావు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ నెలలో కొత్తగా పెన్షన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ డి.రమణబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ జామి రేణుక, తెలుగుదేశం పార్టీ నాయకులు మహారాజు సత్య ప్రసాద్, దాడి రాము, జనసేన పార్టీ నాయకులు మామిడి ప్రసాద్ గుమ్మాల చిన్నారావు గోటాల కన్నారావు అగ్ర పు రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వాల కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - మునగపాక: స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వాల కిట్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశు రామ్ ఆధ్వర్యంలో గురువారం జనసైనికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలను పాటించాలని గ్రామ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు మొల్లేటి ఆనంద్, కె.కాశీ, రవి తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో శోభయాత్ర నిర్వహించాలి

- సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర ప్రముఖ్ కొండారెడ్డి

విశాలాంధ్ర - మునగపాక: ఈనెల 22న జరిగే హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రతి గ్రామంలో ఘనంగా జరుపుకుంటూ ఆ గ్రామంలో భారీగా శోభాయాత్ర నిర్వహించాలని సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర ప్రముఖు కొండారెడ్డి అన్నారు. గురువారం మండలంలో నాగులపల్లి గ్రామంలో నిర్వహించిన సమరసత సేవ ఫౌండేషన్ అనకాపల్లి జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రముఖు కొండారెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎస్ ఎఫ్ ద్వారా ప్రతి గ్రామంలో దేవన కేంద్రంగా జరిగే భజన, పౌర్ణమి హారతులు, ఏకాదశి నగర సంకీర్తనలు జరువతో వెరీ గుడ్ హిందువుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. అలాగే నెల 22న జరుగు హనుమాన్ జయంతి ప్రతి పల్లెలో కాసాయి జెండాలతో శోభాయాత్రలు నిర్వహించి ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ గరిమెళ్ళ రాధాకృష్ణ, ఉత్తరాంధ్ర జోన్ ధర్మ ప్రచారక్ ఆదారి గంగాధర్, కన్వీనర్లు రాకలపాటి అరవిందు, నరేంద్ర చౌదరి, ముచ్చకర్ల నాగేశ్వరరావు, జగన్నాథం, సన్యాసిరావు, రమణ మాస్టారు, వల్లేపల్లి శ్రీను, కొణతాల వెంకట్రావు, కృష్ణవేణి, లక్ష్మి, జిల్లా ధర్మ ప్రచాక్ శ్రీను, ధర్మ ప్రచారకులు సన్యాశెట్టి, వరహాలు, వెంకటరమణ, వీర మహేష్, అమ్మోరియా, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సబ్బవరం: రైతులందరికీ న్యాయం జరిగే విధంగా అధికారులందరితో సమీక్ష నిర్వహించి సమస్యను పరిష్కరిస్తానని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీలోని సబ్బవరం పెదనాయుడు చెరువు ఆయకట్టు రైతులు చిన్నయ్యపాలెం, తవ్వవానిపాలెం, పెదనాయుడుపాలెం, ఆదిరెడ్డిపాలెం గ్రామాల రైతులతో రాయపూర్ టు విశాఖపట్నం నేషనల్ హైవే విస్తరణలో భాగంగా గురువారం చిన్నయ్యపాలెం గ్రామం నందు కోల్పోతున్న నీటిపారుదల వసతులన్నీ పునర్న నిర్మించవలసిందిగా కోరుతూ రైతులు, రెవెన్యూ అధికారులు మరియు నేషనల్ హైవే సిబ్బందితో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని రోడ్డు విస్తీర్ణ పనులను చెరువు ఆయకట్టను పరిశీలించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ ప్రస్తుత రోడ్డు నిర్మాణంలో భాగంగా పూర్తి కూల్చివేసి రైతులకు తీవ్ర అన్యాయం చేసే విధంగా రోడ్డు కాంట్రాక్టర్ వారు వ్యవహరిస్తున్నారని కావున సదరు సమస్యలు పరిష్కరించే దిశగా పునః పరిశీలించవలసింది గా రైతులందరూ కోరుకోవడం జరిగినది. ఈ విషయమై స్థానిక శాసనసభ సభ్యులు రమేష్ బాబు సానుకూలంగా స్పందించి రైతులందరికీ న్యాయం జరిగే విధంగా అధికారులందరితో సమీక్ష నిర్వహించి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి బి.చిన్ని కృష్ణ, ఇరిగేషన్ జెఇ నళిని, ఆర్ఐ వీరయ్య, నేషనల్ హైవే ఉన్నతాధికారులు, మండల పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు, బలిరెడ్డి అప్పారావు, ఎంపీటీసీ బయలుపూడి దేముడు, తవ్వవానిపాలెం సర్పంచ్ బోకం సోమినాయుడు, సబ్బవరపు కనకరాజు, సబ్బవరపు చిన్న బాబు , సింగంపల్లి అప్పలనాయుడు, సబ్బవరపు అశోక్ ,కిల్లి వెంకట సత్యనారాయణ కిల్లి గోవిందా స్థానిక ముఖ్య గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దొంగతనాల నివారణకు ప్రత్యేక పోలీస్ టీములు

పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్

విశాలాంధ్ర - సబ్బవరం: దొంగతనాల నివారణకు ప్రత్యేక పోలీస్ టీం లు ఏర్పాటు చేసినట్లు పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ వేసవి సెలవుల కారణంగా పిల్లలు తమ కుటుంబంతో పాటు క్యాంపులకు చుట్టాల ఇండ్లకు వెళ్తారని ఈ నేపథ్యంలో ఇళ్లలో ఎవరు లేని సమయములో ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. అందువల్ల దొంగతనాల నివారణకు ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా చుట్టరికాలకు క్యాంపులు వెళ్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ముందుగా ఇస్తే ఆ ప్రాంతంలో పోలీసులు నిఘా తో పోలీస్ టీంలు పనిచేస్తాయని అన్నారు. అలాగే ఎవరైనా అపరిచితులు వచ్చి బైకుల మీద ఆగిన, గుమ్మిగూడి మాట్లాడిన వారిని ప్రశ్నించి ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించాలన్నారు. ఇటీవల ఏప్రిల్ 26న మండలంలోని చిన్నయపాలెం వద్ద చిన ముషిడివాడ కు చెందిన శ్రీనాథ్ జగన్నాథం రోడ్డు ప్రక్కన పడిపోయి ఉండడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు జగన్నాథం మెడలో ఉన్న బంగారం గొలుసును అపహరించారని, దీంతో జగన్నాథం పోలీసులకు ఫిర్యాదు చేయగా,తమ సిబ్బంది మూడు రోజుల్లో సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు జరిపి బంగారు గొలుసు అపహరించిన దొంగలను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న వారిలో పెందుర్తి ప్రాంతానికి చెందిన సయ్యద్ నిజాముద్దీన్ (25), గానుగుల నవీన్ కుమార్ (27), పెరుమాల చంద్రశేఖర రావు (42) లు ఉన్నారు. వారు ఆ బంగారం గొలుసును వేరే వ్యక్తికి విక్రయించగా,ఆ బంగారాన్ని పోలీసులు రికవరీ చేసి బాధితునకు అప్పగించారన్నారు. దీంతో సబ్బవరం పోలీసులను పరవాడ డిఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ లు పి. సింహాచలం, టి. దివ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.